## ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బీజేపీ

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 4 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నదని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్కూరి శ్రీధర్ అన్నారు. ఈ నెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షకులను మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సురేశ్, మహేశ్, రాజేశ్, సాయి కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన కాటారం ఎస్సై

పరీక్షా కేంద్రానికి చేరిన రశ్మిక

మహదేవపూర్ (కాటారం), ఫిబ్రవరి 4 : కాటారం ఎస్సై అభినవ్ మానవత్వాన్ని చాటుకున్నారు. మహాముత్తారం మండలం వజినేపల్లికి చెందిన తొట్ల రశ్మిక తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవేశ పరీక్షకు హన్మకొండకు జిల్లాలోని ఒగ్లాపూర్ పరీక్ష కేంద్రానికి ఉదయం 10 గంటలకు వెళ్లాల్సి ఉంది. కాగా, ఆదివారం కా టారం మండలం మేడిపల్లి ప్రధాన రహదారి వద్ద గ్రామస్తుల ఊరు కొలుపు నేపథ్యంలో ట్రాఫిక్‌లో చిక్కుకుంది. విషయం తెలుసుకున్న ఎస్సై అభినవ్ స్పందించి తన సొంత ఖర్చులతో విద్యార్థి రశ్మికను కారులో పరీక్షా కేంద్రానికి తరలించారు. సకాలంలో పరీక్షా కేంద్రానికి వెళ్లేందుకు సహకరించిన ఎస్సైకి విద్యార్థినితో పాటు ఆమె తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ సిలిండర్‌పై అదనంగా వసూలు చేస్తే చర్యలు

మహదేవపూర్, ఫిబ్రవరి 4 : గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో వినియోగదారులకు సరఫరా చేసే గ్యాస్ సిలిండర్లపై నిర్ణీత ధర కంటే డెలివరీ బాయ్స్ అదనంగా వసూలు చేస్తే చర్యలుంటామని ఆ సంస్థ మేనేజర్ హరిలాల్ పేర్కొన్నారు. గతంలో గ్యాస్ సిలిండర్ సరఫరాపై పలు ఫిర్యాదులు రాగా విచారణ చేసి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు తగు చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. జీసీసీ గోదాం వద్ద ఒక్కో గ్యాస్ సిలిండర్‌ను రూ. 974కే డెలివరీ బాయ్స్‌కు ఇస్తున్నామన్నారు. గ్యాస్ సరఫరాలో ఇబ్బందులుంటే తమకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు.

వేదికపై ఆసీనులైన గురువులు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 4 : మండల కేంద్రంలో జడ్పీ పాఠశాలకు చెందిన 1990-1991 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, గురుపూజోత్సవం ఆదివారం నిర్వహించారు. ఉపాధ్యాయులను ఆహ్వానించి వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు సుధాకర్, దశరథం, రాజశేఖర్, సుధాకర్, చంద్రమౌళి, కిషన్‌రావు, కేఎస్ రావు, భాగ్య, వరలక్ష్మి, పూర్వవిద్యార్థులు కాకులమర్రి ప్రదీప్, శరత్, వలి, శ్రీనివాస్, భిక్షపతి, లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANUMAKONDA.
O.S.No. 799 of 2022
Between:
Namindla Jaypal rep., by G.P.A. ... Plaintiffs
AND
Polsani Prakash Rao & others ... Defendants
NOTICE
To
**Amunaganti Shirisha** W/o. Iekkala Arunoday Kumar, Age: 35 Occu: house wife, R/o. H.No. 58/803, Milliium quarters, Bhupalpally.
**... Defendant No.4**
Please take notice that a case in O.S.No. 799/2022 on the file of Hon'ble Principal Senior Civil Judge at Hanumakonda is filed by the plaintiff herein, against you and others. Whereas the case is posted to 20-02-2024 for your appearance.
Please take notice and appear on 20-02-2024 by 10.30 A.M. before the above Hon'ble court either by person, and through your counsel, failing which the matter will be heard in your absence.
**(by order of the Hon'ble court)**
Sd/- **MOLUGOORI RANJEETH**
ADVOCATE
H.No. 3-4-506/A, Sudhanagar, Hanamkonda.
**Ph: 7799975999, 9848228135.**

## సామ్మసిల్లిన భక్తురాలు

**వైద్యశిబిరానికి తరలించిన పోలీసులు**

తాడ్వాయి, ఫిబ్రవరి 4 : మేడారం సమ్మక్క-సారలమ్మలను దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. గద్దెల వద్ద భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఓ భక్తురాలు స్పృహ కోల్పోయి కింద పడింది. అక్కడే విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై తాజుద్దీన్ మహిళా పోలీసులతో వైద్య శిబిరానికి తరలించారు. కొంత సమయానికి ఆభక్తురాలు మేల్కొంది.

భక్తురాలిని వైద్య శిబిరానికి తరలిస్తున్న ఎస్సై తాజుద్దీన్, సిబ్బంది

# వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- మెపా ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

రేగొండ : మండల సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4: నిరుద్యోగులు వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య మహిళా కళాశాలలో ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) జిల్లా ప్రధాన కార్యదర్శి కౌటం రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర అధ్యక్షుడు కొత్తగట్టు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎనిమిది కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్న జాబ్ మేళాను జిల్లాలోని నిరుద్యోగులు వినియోగించుకోవాలన్నారు. అనంతరం మెపా ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెపా సభ్యులు, 200 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలకు పథకాలు అందించాలి

రేగొండ : ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు అందించే బాధ్యత అధికారులదేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం ఎంపీపీ పున్నం లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే ముందుగా వివిధ శాఖల పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడితే సహించేది లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మండల సభకు అధికారులు రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వేసవిలో తాగునీటి సమస్య, విద్యుత్ కోతలు ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మాజీ సర్పంచులను సన్మానించి మెమెంటోలు అందజేశారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీవో అశాలత, మండల ప్రత్యేకాధికారి శ్యామల్, ఎంపీడీవో సురేందర్‌గౌడ్, తహసీల్దార్ సత్యనారాయణస్వామి, రవికుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో భక్తుల సందడి

మంగపేట : దర్శనానికి వచ్చిన భక్తులు,

ములుగు రూరల్ : గట్టమ్మకు మొక్కులు చెల్లిస్తున్న భక్తులు

మంగపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని మల్లూరు లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ఆదివారం పలు ప్రాం తాల నుంచి వచ్చిన భక్తులు పూజలు నిర్వహించారు. అ ర్చకులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తు లు చింతామణి జలపాతం సందర్శించి అనంతరం స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

### గట్టమ్మ ఆలయంలో..

ములుగు రూరల్: ములుగు జిల్లా కేంద్రం పరిధిలోని ఆది దేవత గట్టమ్మ వద్ద మేడారం భక్తుల రద్దీ నెలకొంది. ఆదివారం సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో మేడారానికి తరలివెళ్లారు. మార్గం మధ్యంలో ఉన్న గట్టమ్మ తల్లికి మొదటి మొక్కులు సమర్పించారు. అలాగే వరంగల్ మల్టి జోన్ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీకాంతరావు గట్టమ్మకు పూజలు చేశారు. ఆలయ ప్రధాన పూ జారి సదయ్య ఆయనను శాలువాతో సత్కరించారు.

## మద్యం తాగి వాహనం నడుపొద్దు

మహదేవపూర్, ఫిబ్రవరి 4 : మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు. ఆదివారం ఆయన పోలీసు సిబ్బందితో కలిసి మండల కేంద్రంలోని బొమ్మాపూర్ క్రాస్ రోడ్డు వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. డ్రైవింగ్ లైసెన్స్, ధ్రువీకరణ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, హోమ్ గార్డులు పాల్గొన్నారు.

## కక్ష సాధిస్తున్న కాంగ్రెస్ నాయకులు..

గణపురం, ఫిబ్రవరి 4 : అధికార బలంతో కాంగ్రెస్ నాయకులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, తనను పదవి నుంచి తొలగించి చంపేందుకు కుట్ర చేస్తున్నారని గణపురం పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. ఇందులో భాగంగానే తనపై అవిశ్వాస తీర్మానం పెట్టారన్నారు. పీఏసీఎస్ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఏఐఎఫ్‌బీ, ఇతర పార్టీల పరస్పర ఒప్పందంతో చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికై పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే తనపై కుట్ర చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అనుచరులు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అధికార పార్టీ నాయకులతో తనకు ప్రాణ హాని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి తాను రుణపడి ఉంటానని పూర్ణచంద్రారెడ్డి తెలిపారు.

## పేదల పక్షాన సీపీఐ పోరాటం

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 : పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ కృషి చేస్తుందని జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని సుభాష్‌కాలనీలో కొరిమి సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్డు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గద్దెపై సీపీఐ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సొత్కు ప్రవీణ్, సతీశ్, సంగం రాజయ్య, లావణ్య, రేవతి, వనిత, మమత తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ దళిత్ యూత్ సమ్మిట్‌కు శ్రీకాంత్

మహదేవపూర్ (కాటారం), ఫిబ్రవరి 4 : ఈ నెల 18న డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సీఈసీ ఆధ్వర్యంలో పంజాబ్ రాష్ట్రంలోని చండీఘర్‌లో నిర్వహించనున్న నేషనల్ యూత్ సమ్మిట్‌కు భూపాలపల్లి జిల్లా డీవైఎఫ్ఐ కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ ఎంపికయ్యారు. తన ఎంపికకు కృషి చేసిన వారికి శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు.

## సొంతగూటికి 17వ వార్డు కౌన్సిలర్



మురళీధర్‌ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 4 : ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన భూపాలపల్లి మున్సిపాలిటీ 17వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్ ఆదివారం తిరిగి సొంతగూటికి వచ్చారు. గత నెల 30న కాంగ్రెస్‌లో చేరిన ఆయన క్యాంప్‌నకు తరలివెళ్లారు. ఆ పార్టీలో ఉండడం ఇష్టంలేక హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, ఉపాధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు మచ్చ భద్రయ్య, బ్రహ్మారెడ్డి, కట్ట నర్సింహాచారి పాల్గొన్నారు.

# లైంగిక దాడి కేసులో యువకుడు అరెస్ట్

చిట్యాల, ఫిబ్రవరి 4 : వివాహితపై లైంగిక దాడికి పాల్పడిన యువకుడిని అరెస్టు చేసి ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సీఐ వేణు చందర్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. రేగొండ మండలం గూడెపల్లికి చెందిన ఆటో డ్రైవర్ బైకానీ రాజేందర్ అదే గ్రామంలోని ఓ యువతికి తెలియకుండా సెల్‌ఫోనులో ఫోటోలు, వీడియోలు తీసి బెదిరిస్తుండేవాడు. గత నెల 7న ఆమె బోనాల పండుగ కోసం చిట్యాల మండలం బావుసింగ్‌పల్లిలోని తన పుట్టింటికి వెళ్లింది. అదే రోజు రాత్రి 11:30 గంటలకు రాజేందర్ బావుసింగ్ పల్లెకు వెళ్లి వివాహితకు వాట్సాప్ ద్వారా కాల్ చేసి బయటకు వస్తావా? ఫొటోలు, వీడియోలు బయటపెట్టాలా అంటూ బెదిరించాడు. ఆమె బయటకు రాగానే బైక్‌పై గూడేపల్లిలోని తన ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే ఆమెతో పాటు కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించి తన బైక్‌పై ఎక్కించుకొని వేములవాడ, బాసర, కామారెడ్డి తదితర పట్టణాలు తిప్పాడు. గతనెల 22న వరంగల్‌కు తీసుకురాగా అతడి నుంచి తప్పించుకొని తన పుట్టింటికి వెళ్లి జరిగిన విషయం చెప్పగా ఆమె తల్లి పోలీసులను ఆశ్రయించింది. వెంటనే రంగంలోకి దిగిన సీఐ వేణుచందర్ పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కాగా, శనివారం సాయంత్రం నిందితుడు పోలీసులకు చిక్కగా ఆదివారం రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. నిందితుడిని పట్టుకున్న ఎస్సై జంగిలి రమేశ్, కానిస్టేబుళ్లు సిద్ధార్థ, లాల్‌సింగ్, రంజిత్‌ను వేణుచందర్ అభినందించారు.

నేరస్తుడిని అదుపులోకి తీసుకున్న సీఐ వేణు చందర్, ఎస్సై రమేశ్

హైకోర్టు జడ్జికి ఆశీర్వచనం చేస్తున్న ఆలయ అర్చకులు

## కాళేశ్వరంలో హైకోర్టు జడ్జి పూజలు

కాళేశ్వరం, ఫిబ్రవరి 4 : శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి నంద ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు రాజగోపురం వద్ద పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామి వారికి అభిషేకం, అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ధర్మకర్త శ్యాంసుందర్, జిల్లా జడ్జి నారాయణ బాబు, కాటారం డీఎస్పీ రామోహ్మన్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 4 : ఉచిత కంటి శిబిరాన్ని లక్ష్మీనగర్ కాలనీ వాసులు వినియోగించుకోవాలని భూపాలపల్లి 22వ వార్డు కౌన్సిలర్ ఎం రవీందర్ గౌడ్ అన్నారు. జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాన్ని ఆయన ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణ ప్రజల కోసం జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మ, మహాలక్ష్మి, కాలనీవాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీడీపీవో ఫలితాల్లో అనూషకు 17వ ర్యాంక్

ములుగు రూరల్, ఫిబ్రవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సీడీపీఓ(చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్) ఫలితాల్లో పత్తిపల్లి గ్రామానికి చెం దిన బీ అనూష రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంకు సాధించి సీడీపీవోగా ఉ ద్యోగం సాధించారు. ఈ సందర్భంగా అనూష ఉద్యోగ సాధనకు తోడ్పడిన కుటుంబ సభ్యులు, జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రొఫెసర్లకు ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఎట్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్ అనూషకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోర్టు నిర్వహణ కోసం భవనాల పరిశీలన

మహదేవపూర్, ఫిబ్రవరి 4 : మండలానికి ఇటీవల మున్సిఫ్ కోర్టు మం జూరు కా గా, దాని నిర్వహణ కోసం ఆదివారం మండల కేంద్రంలోని పలు భవనాలను భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణబాబు, కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించారు. మండల కేంద్రంలోని మాడావి త్రాంతి భవనం, సెర్ప్ కార్యాలయంలోని గదులతో పాటు విద్యుత్, తాగునీటి సౌక ర్యం, మరుగుదొడ్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ లక్ష్మీరాజయ్య ఉన్నారు.

## పీఎఫ్ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలి

మంగపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని కమలాపురం బిల్ట్ ఫ్యాక్ట రీలో గతంలో పని చేసిన పీఎఫ్ కార్మికులకు ఏరియర్స్ చెల్లించాలని పీ ఎఫ్ కార్మిక జేపీసీ నాయకులు డిమాండ్ చేశారు. వారు ఆదివారం విలే కరులతో మాట్లాడారు. పీఎఫ్ కార్మికుల ఏరియర్స్ చెల్లించాలని గతంలో పలుమార్లు యాజమాన్యాన్ని కోరామని, నేటి వరకు ఇవ్వకపోవడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నిలిచిపోవడంతో తాము జీవనోపాధి కోల్పోయి వీధిన పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ ఏరియర్స్ చెల్లించాలన్నారు. పీఎఫ్ కార్మిక జేఏసీ నాయకులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న ఆత్మీయ సేవాసొసైటీ సభ్యులు

## అవార్డు అందుకున్న ఆత్మీయ సేవా సొసైటీ

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 4 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గత ఆరేళ్లుగా ఆత్మీయ సేవా సొసైటీ చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి మంచిర్యాలకు చెందిన జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ సంస్థ ఔట్ స్టాండింగ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు మంచిర్యాల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు బయ్యన మహేందర్, మాటూరి క్రాంతికుమార్‌కు అవార్డును ప్రదానం చేసింది. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు శివదర్శనం, కిరణ్ పాల్గొన్నారు.

## అబాకస్‌లో శ్రీనారాయణ విద్యార్థికి బహుమతి

గణపురం, ఫిబ్రవరి 4 : హనుమకొండ జిల్లా పరకాలలో జోనల్‌స్థాయి అబాకస్ పోటీలు ఆదివారం నిర్వహించగా, మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాల విద్యార్థి మన్వీచందర్ ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా మన్వీచందర్‌ను పాఠశాల కరస్పాండెంట్ భాను చందర్, ప్రిన్సిపాల్ స్రవంతి, డైరెక్టర్ ఎన్ రవి, అబాకస్ ఉపాధ్యాయులు అభినందించారు.

## పుస్తకంగా 'బాలకుమారస్వామి చరిత్ర'

ములుగు రూరల్, ఫిబ్రవరి 4 : ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే బాలకుమారస్వామి జాతరను పుస్తకంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డీఎంహెచ్‌వో, అంకన్నగూడెం వాసి అల్లెం అప్పయ్య తెలిపారు. ఆదివారం గ్రామంలోని బాలకుమారస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ ఆర్కియాలజికల్ ఇండియన్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ద్వారా చరిత్రను భావి తరాలకు తెలియజేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మార్చి 6 నుంచి 8 వరకు బాలకుమారస్వామి జాతరను నిర్వహించనున్నట్లు తెలిపారు. మైపతి అరుణ్‌కుమార్, జాతర వడ్డెలు అల్లెం సాంబయ్య, కర్రె వడ్డె యాప బుచ్చిరాములు, నిగమణి కే బాలయ్య, శోభన్, కోటం సారయ్య, బాలయ్య, కొట్టం కన్నయ్య, సమ్మయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీని వినియోగించుకోవాలి

మల్హర్, ఫిబ్రవరి 4 : ఉపాధి హామీ పథకాన్ని కూలీలు వినియోగించుకోవాలని ఏపీవో హరీశ్ అన్నారు. మండలంలోని తాడిచర్ల జీపీ పరిధిలో మిర్చి తోటలో పని చేస్తున్న కూలీలకు ఆదివారం ఉపాధి హామీ పథకంపై అవగాహన కల్పించారు. జాబ్ కార్డున్న ప్రతి ఒక్కరూ వంద రోజుల పని చేయాలనని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రేగ శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్యతో పాటు కూలీలు పాల్గొన్నారు.

## వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

ములుగు రూరల్, ఫిబ్రవరి 4 : భువనగిరి బాలికల హాస్టల్‌లో ఇద్దరు విద్యార్థినుల అనుమానాస్పద మృతి పై వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఏశబోయిన సాంబయ్య యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆత్మహత్యకు బాధ్యులను గుర్తించి వారికి కఠినశిక్ష విధించాలని కోరారు.

## ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలి

గోవిందరావుపేట, ఫిబ్రవరి 4 : ట్రాఫిక్ నియంత్రణకు భక్తులు సహకరించాలని ఎస్సై మస్తాన్ కోరారు. మేడారం జాతరకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్న నేపథ్యంలో పస్రా పోలీసులు ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పస్రా మీదుగా మేడారానికి వెళ్లే ప్రైవేటు వాహనదారులకు పోలీసులు పలు సూచనలు అందిస్తున్నారు. ఆదివారం ఎస్సై ఆధ్వర్యంలో ప్రైవేటు వాహనాలు మేడారానికి వెళ్లేందుకు ఒక దారి, దర్శనం అనంతరం వచ్చే వాహనాలను మరోదారిలో మళ్లించి ట్రాఫిక్‌జామ్ కాకుండా చర్యలు తీసుకున్నారు. డ్రైవర్లు మద్యం సేవించొద్దని ఎస్సై సూచించారు.

## ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 4 : తాము రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ముది రాజ్‌లను బీసీ-ఏలోకి మారుస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్‌లకు రిజర్వేషన్ ఫలాలు అందక విద్య, ఉద్యోగ, సాధికారతలో వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోపే రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ- ఏలోకి మార్చాలన్నారు. కార్యక్రమంలో నాయకులు స్వామి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సతీశ్, రాజేందర్, మహేందర్, హరీశ్, వెంకటేశ్, అశోక్, మురళి, ప్రశాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం..

మంగపేట, ఫిబ్రవరి 4 : మండలంలోని చుంచుపల్లి గ్రామంలో కుమ్రంభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ములుగు-భద్రాద్రికొత్తగూడెం జిల్లాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ధనసరి సూర్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. నాయకులు ఈ వెంకన్న, మండలాధ్యక్షుడు జయరాంరెడ్డి, పూజారి సురేందర్‌బాబు, జగన్మోహన్‌రెడ్డి, అయ్యోరి యానయ్య, కోడం బాలకృష్ణ, నాగేంద్రబాబు, డీ కాంతారావు పాల్గొన్నారు.

## జర్నలిస్టుకు రూ. 25 వేల ఆర్థిక సాయం

ములుగు రూరల్, ఫిబ్రవరి 4 : ములుగు జిల్లా కేంద్రంలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా పనిచేస్తున్న కుంచం రమేశ్‌కు మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ తస్లీమ్ మహ్మద్ ఆదివారం రూ.25వేల ఆర్థిక సాయం అందించారు. రమేశ్ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇంచర్లలో రమేశ్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఆమె వెంట జర్నలిస్టులు, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మహదేవపూర్ (కాటారం), ఫిబ్రవరి 4 : ఎస్సెస్సీ, ఇంటర్‌లో వంద శ